సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way








సంపుటి : 02 | సంచిక : 100 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శనివారం | 09.08.2025





ప్రెస్ క్లబ్ అంటే.. జర్నలిస్టు కుటుంబాల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసుకున్న ఓ కుటీరం. అలాంటి కుటీరాలు కొందరు ప్రభుద్ధుల కారణంగా కుచించుకుపోతున్నాయా అంటే.. అవును అనే సమాధానాలు వస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టు సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న 'ప్రెస్ క్లబ్'ల నిర్వహణ ఇష్టారాజ్యంగా తయారైంది. జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసుకున్న ఈ క్లబ్బుల్లో ప్రస్తుతం 'గబ్బు' రాజకీయాలు కొనసాగుతున్నాయడంలో ఎలాంటి సందేహం లేదు.

# ప్రెస్ గబ్బు

## ఉమ్మడి వరంగల్‌లో ఇష్టారాజ్యంగా ప్రెస్ క్లబ్‌లు

2 లో

- ఒక్కో చోట రెండు, మూడు కమిటీలు
- ఎవరికి వారే కార్యవర్గాల ప్రకటనలు
- కొన్ని చోట్ల కాలం చెల్లినా వారే నేతలట..
- నీరుగారుతున్న జర్నలిస్టు సంక్షేమం



## పండుగ రోజూ పస్తులేనా?

4 లో


- జీతం కోసం ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదురు చూపులు

## ఒక్క నీటి చుక్క వృథా కావొద్దు

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్




4 లో



## కేసముద్రం రైల్వేస్టేషన్‌లో రైలు బోగి దగ్ధం

2

- రెండు కోట్ల వరకు ఆస్తి నష్టం



## అంధకారంలో జనగామ బ్రిడ్జి

4

- లైట్లు వేయాలన్న సీపీఎం



## పవిత్రతకు చిహ్నామే రాఖీ

3

- రాజయోగిని బి.కె నిర్మల



# కేసముద్రం రైల్వేస్టేషన్‌లో బోగి దగ్ధం

- **తప్పిన ప్రాణ నష్టం..**
- **రెండు కోట్ల వరకు ఆస్తి నష్టం**

**మహబూబాబాద్, మన చౌరాస్తా :** జిల్లా కేసముద్రం రైల్వే స్టేషన్లో ఇంజనీరింగ్ సిబ్బంది మూడో లైన్ నిర్మాణ పనుల కోసం ఏర్పాటు చేసిన రైలు బోగీలో శనివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. మంటలు అంటుకున్న విషయం తెలియగానే అందులో నిద్రిస్తున్న సిబ్బంది వెంటనే మేల్కొని బయటకు వచ్చారు. అలాగే ఆ పక్కనే రైల్వే స్టేషన్ రైల్వే క్వార్టర్స్ లో నివసిస్తున్న కొంతమంది కార్మికులు కూడా బయటకు రావడంతో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనలో సుమారు రెండు కోట్ల రూపాయల విలువైన రైలు బోగి పూర్తిగా దగ్ధమైంది. ఘటన స్థలాన్ని కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. మహబూబాబాద్ నుంచి ఫైర్ ఇంజన్ రప్పించి మంటలు అదుపులోకి తెచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు ప్రాథమికంగా గుర్తించారు.






**ప్రెస్ క్లబ్ అంటే..** జర్నలిస్టు కుటుంబాల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసుకున్న ఓ కుటీరం. అలాంటి కుటీరాలు కొందరు ప్రభుద్ధుల కారణంగా కుచించుకుపోతున్నాయా అంటే.. అవును అనే సమాధానాలు వస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జర్నలిస్టు సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న 'ప్రెస్ క్లబ్'ల నిర్వహణ ఇష్టారాజ్యంగా తయారైంది. జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసుకున్న ఈ క్లబ్బుల్లో ప్రస్తుతం 'గబ్బు' రాజకీయాలు కొనసాగుతున్నాయడంలో ఎలాంటి సందేహం లేదు.

# ప్రెస్ గబ్బు

## ఉమ్మడి వరంగల్‌లో ఇష్టారాజ్యంగా ప్రెస్ క్లబ్‌లు

- ఒక్కో చోట రెండు, మూడు కమిటీలు
- ఎవరికి వారే కార్యవర్గాల ప్రకటనలు
- కొన్ని చోట్ల కాలం చెల్లినా వారే నేతలట..
- నీరుగారుతున్న జర్నలిస్టు సంక్షేమం

(ఉప్పలంచి నరేందర్, మన చౌరాస్తా)

ఉమ్మడి జిల్లాలోని కొన్ని మండలాల్లో ఎన్నో ఏళ్లుగా ప్రెస్ క్లబ్‌లు కొనసాగుతున్నాయి. అయితే అప్పట్లో పది, పదిహేను మంది జర్నలిస్టులే ఉండేది. ఇటీవల కాలంగా వారు కాస్త డబుల్ కావడంతో జర్నలిస్టుల్లోనూ గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయి. పెద్ద, చిన్న పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా ఇలా కొత్త కొత్త క్లబ్‌లు పుట్టుకొస్తున్నాయి. ఎవరికి వారు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకుంటూ తామే అధ్యక్షులు, కార్యదర్శులం అంటూ అధికారులు, లీడర్ల దగ్గరకు వెళ్తుండడంతో జర్నలిస్టుల్లో ఐక్యత కొరవడుతోంది.

### జిల్లా కేంద్రాల్లో మరీ దారుణం...

మండల స్థాయిలో క్లబ్ కథ అలా ఉంటే.. జిల్లా కేంద్రాల్లో పరిస్థితి మరో విధంగా ఉంది. కొన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్ క్లబ్‌ల కాలం చెల్లినా ఏళ్ల తరబడి వారే కమిటీ నేతలుగా చెలామణి అవుతూ అధికారులు, రాజకీయ నాయకుల వద్ద చెక్కర్లు కొడుతున్నారు. ఇంకొన్ని చోట్ల అంగ బలం, అర్థ బలంతో ఎవరు (యూనియన్లు) అధికారంలోకి వస్తే వారికి తగినట్టు క్లబ్‌లను చీల్చి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. దీంతో జర్నలిజం వృత్తిని నమ్ముకుని ఏళ్లుగా జీవిస్తున్న ఎందరో జర్నలిస్టులు అవమానాలకు, అన్యాయాలకు గురవుతున్నారు. ఇప్పటికే పాలకులు జర్నలిస్టుల పట్ల చులకన భావంతో ఉండగా.. ఇక 'ప్రెస్ క్లబ్'ల్లో సాగుతున్న ఈ గబ్బు రాజకీయాలు జర్నలిజాన్ని మరింత దిగజారుస్తున్నాయి.

### సంక్షేమం గాలికి...

**జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసుకున్న ప్రెస్ క్లబ్‌లు ఆ విషయాన్ని గాలికి వదిలేశాయి. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా జర్నలిజం వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారిలో దాదాపు సగానికిపైగా పేద, మధ్య తరగతి జర్నలిస్టులే ఉన్నారు. వీరికి వారు పనిచేస్తున్న సంస్థల నుంచి కూడా సరైన గౌరవ వేతనం రాక అవస్థలు పడుతున్నారు. చాలా మంది జర్నలిస్టులు సొంత ఇండ్లు లేక అద్దె ఇంటిలో కాలం వెల్లదీస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి కాలం చెల్లితే వారి శవాలను కూడా ఎక్కడ వేయాలో తెలియని దుస్థితిలో ఉన్నారు. ఇప్పటికే అలాంటి ఘటనలు చాలా చూశాం కూడా.. ఇలా ఎన్నో సమస్యలను పరిష్కరించాల్సిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు వాటిని పట్టించుకోకుండా పనికి మాలిన రాజకీయాలు చేస్తుండడంపై జర్నలిస్టులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాజకీయాలు మాని జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలని పలువురు కోరుతున్నారు.**



## జైన రమేశ్‌కు గౌరవ డాక్టరేట్

**జనగామ, మన చౌరాస్తా :** స్వచ్ఛంద సేవ సంస్థలలో సభ్యత్వాన్ని కలిగివుంటూ, వాటి ద్వారా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను చేసిన జైన రమేశ్‌కు గౌరవ డాక్టరేట్ లభించింది. గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ USA అనుబంధ సంస్థ గాడ్ సన్ హోలీ థియలాజికల్ యూనివర్సిటీ 'ఎడ్యుకేషన్, సోషల్ సర్వీస్' కేటగిరిలో రమేశ్‌ను జూన్ నెలలో గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేసిన విషయం తెలిసిందే. ఈ అవార్డును శనివారం హైదరాబాద్‌లోని ప్రఖ్యాత వేడుకల మందిరంలో సినిమా & టీవీ ప్రముఖులు అయిన సంధ్యా జనక్, జబర్దస్త్ నటుడు అప్పారావు, రాజేందర్, మేకల శివ కుమార్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ పెద్దలు చైర్మన్ డాక్టర్ డానియల్ కార్తికేయన్, అధ్యక్షుడు డాక్టర్ అడ్రైన్ నజేరా చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జైన రమేశ్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ పొందినందుకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. తాను సేవా కార్యక్రమాలు మరిన్నీ చేయడానికి ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. ఈ అవార్డు రావడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.


## రాజీవ్ ఆరోగ్యశ్రీ పేదలకు వరం

- **డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ**



**జనగామ, మన చౌరాస్తా :** రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేద ప్రజలకు వరం లాంటిదని ప్రముఖ డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అన్నారు. జనగామలోని శ్రీసాయి కృష్ణ నర్సింగ్ హోమ్‌లో ఆరోగ్యశ్రీ కింద ఆర్థోపెడిక్, పాలీ ట్రామాకు సంబంధించిన చికిత్సలు ఉచితంగా పొంద వచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా సాయి కృష్ణ నర్సింగ్ హోమ్‌లో వినయ్ కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్ చికిత్సలు ఉచితంగా చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్య మిత్ర ఎన్. రమేష్ మాట్లాడుతూ జనగామ, యాదాద్రి, సిద్దిపేట జిల్లా ప్రజలు ఇక్కడ వైద్యం చేయించుకోవచ్చాన్నారు. డీసీ నవీన్, డిస్టిక్ మేనేజర్ విక్రమ్, టీం లీడర్ భాస్కర్ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం కోసం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. ఇటీవల పాలకుర్తి మండలం బొమ్మెరకు చెందిన యాకోబు చేయి విరిగి హాస్పిటల్‌లో జాయిన్ కాగా ఆరోగ్య శ్రీ కింద ఉచిత వైద్యం అందించడంతో పాటు ఇంటికి వెళ్లే ముందు పది రోజులకు సరిపడే మందులు ఇచ్చి పంపడంతో సదరు పేషెంట్ ప్రభుత్వానికి, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపాడు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కడియం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్‌లో జరిగిన లింగాలఘణపూరం మండలం వడిచర్ల ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ వేడుకకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణ కేంద్రంలోని సిరిపురం గార్డెన్స్ లో జరిగిన అక్కపెల్లిగూడెం గ్రామ వాస్తవ్యులు యార ఎల్లారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.




మన చౌరాస్తా
The Complete News way
09.08.2025 శనివారం
Mana Chourasta



# పవిత్రతకు చిహ్నమే రాఖీ

- **రాజయోగిని బి.కె నిర్మల**
- **ప్రముఖులకు శుభాకాంక్షలు**





**జనగామ టౌన్, మన చౌరాస్తా :** పవిత్రమైన ఆత్మీయతకు అనుబంధానికి చిహ్నమే రాఖీ అని రాజయోగిని బి.కె నిర్మల అన్నారు. సోదరి సోదరులకు రాఖీ కట్టి తాను క్షేమంగా ఉంటూ అందరినీ కూడా క్షేమంగా ఉండేలా చూడాలని కోరుకుంటుందని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో వారం రోజులుగా రాఖీ వారోత్సవాలను నిర్వహించామని ఆమె తెలిపారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డిఓ గోపి, డీఎస్పీ రాజమహేంద్ర నాయక్, తహసీల్దార్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, బ్యాంకు అధికారులను కలిసి రాఖీ పర్వదిన విశిష్టతను తెలుపుతూ రాఖీలు కట్టడంతో పాటు స్వీటు, సందేశాత్మక గిఫ్టులు ఇచ్చారు. వ్యక్తి తాను సత్ప్రవర్తన చెందినప్పుడే అతనికి సంపూర్ణ రక్షణ లభిస్తుందని, చెడు మార్గంలో పయనించిన వారిని తోటి వారు కానీ భగవంతుడు కానీ రక్షించడని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ మెడిటేషన్ ప్రతి ఒక్కరికి అవసరమని, రక్షాబంధన్ సందర్భంగా అందరికీ రాఖీలు కడుతూ ఆత్మీయతను పంచుతున్న బ్రహ్మకుమారులను ఆయన అభినందించారు. సందర్భంగా రాజయోగ సీనియర్ స్టూడెంట్ బి.కె కిరణ్ భాయ్ చీలా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి తనకు తాను సన్మార్గంలో నడవాలనే సంకల్పం చేసి తదనుగుణంగా జ్ఞాన యోగాలను అభ్యాసం చేయాలని ఇదే నిజమైన రాఖీ పండుగ రహస్యమని అన్నారు. కార్యక్రమంలో రాజయోగిని మోహిని, విద్యార్థులు దివాకర్ శ్యామ్, రామిని సత్యనారాయణ, అనిల్ కుమార్, డాక్టర్ చారి, సంగీత, సహజ , బల్ల కమలమ్మ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# ‘ఆర్యభట్ట’లో రక్షాబంధన్

**జనగామ టౌన్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న ఆర్యభట్ట హైస్కూల్లో శనివారం రాఖీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు పరస్పరం రాఖీలు కట్టుకొని సోదరభావాన్ని చాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు. రాఖీ పండుగ ద్వారా భారతీయ సంప్రదాయాలను, సోదరభావాన్ని బాల్యంలోనే బోధించాలనే ఉద్దేశ్యంతో ఈ వేడుకను ఏర్పాటు చేసినట్టు స్కూల్ యాజమాన్యం తెలిపింది. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.సురేశ్ చంద్ర, ప్రిన్సిపాల్ బి.సృజన, టీచర్లు పాల్గొన్నారు.

# అలరిస్తున్న అష్ట లక్ష్మీ స్తోత్రం



**హయత్‌నగర్, మన చౌరాస్తా :** హైదరాబాద్లోని హయత్‌నగర్ ఏరియా మునగనూరులో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో శ్రావణ శుక్రవారాన్ని పుస్కరించుకుని వరలక్ష్మి వ్రత పూజలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు చదువుతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయలను తెలిజేయాలనే లక్ష్యంతో గురుకులంలో ప్రతి పండుగను నిర్వహిస్తున్నట్టు టీచర్ల బృందం పేర్కొంది. టీచర్లు, విద్యార్థినులు తెలుగుదనం ఉట్టి పడేలా సాంప్రదాయ దుస్తులను ధరించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉప్పలంచి వర్షణి, తేజస్విని, శ్రీలక్ష్మి, అపూర్వ, భవిత, ఉజ్వల, సుష్మిత, మనస్విత అష్ట లక్ష్మి స్తోత్రం ఆలపించి అందరికీ ఆకట్టుకున్నారు.




# విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా


**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థి దశ నుంచే ఉన్నతమైన లక్ష్యంతో పిల్లలు ముందుకు సాగాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను విద్యాశాఖ అధికారి భోజన్న, మైనార్టీ స్కూల్ ప్రిన్సిపాల్ కుమారస్వామితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా 9, 10వ తరగతిలో విద్యార్థులతో ముచ్చటించారు. వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ భవిష్యత్తులో ఏమి కావాలని అనుకుంటున్నారని ప్రశ్నిస్తూ వారి నుంచి సమాధానాలు రాబట్టారు. మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా, భోజనం ఎలా ఉంటున్నది? ఈ రోజు ఏమేం పెట్టారు? అని అడిగి తెలుసుకున్నారు.



# వెల్దండలో పడకేసిన పారిశుద్ధ్యం

## సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్

**నర్మెట, మన చౌరాస్తా :** నర్మెట మండలం వెల్దండలో శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బొట్ల శేఖర్ మాట్లాడుతూ వెల్దండ లో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, మోరీల్లో ముండ్ల పొదలతో పిచ్చి మొక్కలతో కప్పుకపోయాయన్నారు. అపరి శుభ్రతతో విషపురుగులు, పాములు, తేళ్లు ఇళ్లలోకి ప్రవేశించి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి దృష్టికి కూడా పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ప్రజ్ఞాపురం నరసింహులు, మండల కమిటీ సభ్యులు పండుగ రాజారాం, కొమురయ్య, సావిత్రి, కొమరవ్వ, చంద్రకళ, అనిత, బాలమని, బాలవ, అనూష, వంగలక్ష్మి, చంద్రకళ, వైష్ణవి పాల్గొన్నారు.



# అంధకారంలో జనగామ బ్రిడ్జి

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ పట్టణం లోని సూర్యాపేట, సిద్దిపేట మెయిన్ రోడ్డు హైదరాబాద్ రైల్వే లైన్ ను క్రాస్ చేయడం కోసం నిర్మించిన బ్రిడ్జి మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. శుక్రవారం రాత్రి వారు బ్రిడ్జి పరిశీలించి మాట్లాడారు. బ్రిడ్జి పైన నెల రోజులుగా లైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. నెహ్రూ పార్క్ నుంచి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు మొత్తం 42 లైట్లు ఉన్నాయి. ఇందులో 30 లైట్లు వెలగడం లేదన్నారు. మున్సిపాలిటీ అధికారులు వీధిలైట్ల నిర్వహణ పట్ల ఉన్న అలసత్వానికి నిదర్శనం అన్నారు. లైట్లు లేకపోవడంతో రాత్రి వేళలో ప్రయాణం చేసే వాహనదారులు చీకట్లో ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రత్యేక అధికారిగా ఉన్న పింకేష్ కుమార్ తక్షణం స్పందించి బ్రిడ్జి పైన లైట్లు వేయాలని కోరారు. లేకుంటే సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముత్తడిస్తామని హెచ్చరించారు.






# చుక్క నీరు కూడా వృథా కావొద్దు

- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు సహకారం అందించాలి.
- వన మహోత్సవం లక్ష్యాలను అధిగమించాలి
- కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో జల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృథా పోకుండా చూడాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని వసంత ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ డివిజన్ లోని గ్రామాల్లో జల సంరక్షణ, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా జల సంరక్షణ కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్లోని విశ్వనాథపురం, రాఘవాపూర్, తానేదారిపల్లి, కొత్తపల్లి, తాటికొండ, ఇప్పగూడెం, మీదికొండ, రంగరాయ గూడెం తదితర గ్రామాలలో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాల్లో జల సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు నిధులు సమృద్ధిగా ఉన్నాయని, అందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పట్టిష్టమైన ప్రణాళిక రూపొందించాలని, అటవీ శాఖ అధికారుల సహకారం తీసుకోవాలని, ఫాం పాండ్స్, చెక్ డ్యామ్స్, వాటర్ షెడ్స్, రీఛార్జ్ బోర్స్ వంటివి ప్రభుత్వ భూములే కాకుండా ప్రైవేటు భూములలో కూడా చేపట్టవచ్చునన్నారు. ముందుగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ సాగుకు కావాల్సిన పరికరాలను అందించాలన్నారు. వ్యవసాయం సేద్యం చేస్తూ, ఉత్పత్తులతో ప్రగతి సాధిస్తున్న రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు సంబంధిత పరికరాలను సబ్సిడీపై మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలియజేస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగేందుకు సమస్యలు తలెత్తకుండా ఇసుక, ఇటుక, కంకర, మొరం, ఐరన్ వంటి సామాగ్రి ధరలను నియంత్రించడమే కాక లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని, దానితో పాటు మేస్త్రిల చార్జీలను నియంత్రింప చేస్తూ లబ్ధిదారుల ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమంపై మాట్లాడుతూ 100 శాతం మొక్కలు నాటి ప్రగతి సాధించాలన్నారు. ప్రతి మొక్క జియో ట్యాగ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో స్టేషన్ఘన్పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఏపీవో ప్రేమయ్య, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షా కాలం ప్రజలు సురక్షితంగా ఉండాలి

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24 గంటలు పనిచేస్తుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9052308621 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

## కొనసాగుతున్న రిలే దీక్షలు

జనగామ, మన చౌరాస్తా : గానుగుపహాడ్, చీటకోడూర్ బ్రిడ్జిలు నిర్మించాలని చేస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సాధన కమిటీ కరుణాకర్ మాట్లాడుతూ అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చౌడారం మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు కల్వర్టు తెగిపోతే చదువుకు దూరం అయ్యే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. నిర్లక్ష్యానికి కారణమైన అధికారులు, గానుగుపహాడ్ కాంట్రాక్టర్ మీద త్వరలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దీక్షలో దడిగె రాజు, దడిగె సందీప్, కాసాని ఆంజనేయులు, సలేంద్రి శ్రీనివాస్, రాజు, శ్యామ్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.





## పండుగ రోజూ పస్తులేనా?

- జీతం కోసం ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదురు చూపులు
- ఆందోళనలు చేసినా కనికరించని సర్కార్

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జూలై వేతనం రాకపోవడంతో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న తమపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రతిసారీ జీతాల కోసం ఎదురు చూడాల్సి వస్తుందని, పండుగలు వచ్చినా పస్తు లుండాల్సిన పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. రెగ్యూలర్ ఉద్యోగులతో పాటు ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సకాలంలో జీతాలు రాకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోలేని దీన స్థితిలో ఉన్నామని వాపోతున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల గురించి పట్టించుకోవాలని కోరుతున్నారు. రాష్ట్రంలో సుమారు 17,541 కు పైగా ఎన్హెచ్ఎం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ప్రతినెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలని గత ప్రభుత్వానికి తెలియజేశాం.. ఇప్పుడున్న ప్రభుత్వాన్ని కూడా తెలియజేస్తున్నా పట్టించుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఎప్పుడు సమయానికి ఇవ్వరు



చాలా సందర్భాలు రెగ్యులర్ ఉద్యోగులుకు మాత్రం ఒకటవ తేదీన రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లిస్తుందని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా అదే వర్క్ చేస్తున్నప్పుడు వాళ్లకు కూడా వేతనం ప్రతి నెల ఒకటో తేదీన ఇవ్వాలని కోరాం.. కానీ ఫలింతం లేదన్నారు. ఏ తేదీ వరకు జీతాలు వస్తాయో ఎదురు చూడాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో పాటు తో సమానంగా పనిచేస్తున్నప్పటికీ జీతం తక్కువ, జూలై నెల వేతనం ఎప్పుడొస్తాయని ఉద్యోగులు ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగులుగా జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 చెల్లించాలని చాలాసార్లు ప్రభుత్వానికి రేపటిషన్ చేసిన, ఈ పాత జీతాలే గతి అయ్యేలా ఉందని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానన్ని రద్దుచేసి డైరెక్ట్ కాంట్రాక్టు వాళ్లను రెగ్యులర్ చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఈ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేసి వాళ్లకు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నాలుగో తరగతి ఉద్యోగులు అందరూ కలిసి నిరసన చేపడుతామని హెచ్చరించారు.




# విడుదలకు రేడీ అవుతున్న అఖండ 2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన ఆఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షా లీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.

మన చౌరాస్తా
The Complete News way
09.08.2025 శనివారం
Mana Chourasta





# జడల్ హడల్

## *ది ప్యారడైజ్‌లో నాని నెవర్ బిఫోర్ లుక్*

దసరా వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా ది ప్యారడైజ్. తాజాగా శుక్రవారం ఫస్ట్ లుక్ పోస్టర్, గ్లింప్స్ విడుదలైంది. జడల్ అనే పవర్‌ఫుల్ పాత్రలో నాని రెండు జడలు, ముక్కుకు లోహం, నుదుటిపై బొట్టుతో పూర్తి వైల్డ్ లుక్‌లో కనిపించాడు. పోస్టర్ వెనుక భాగంలో ఆయుధాలు, కత్తులతో కూడిన చక్రం, పొగ, కాకులు ఉండటం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతుంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తన చిన్ననాటి జ్ఞాపకాలకు సంబంధించిన భావోద్వేగాల నుంచి ఈ లుక్‌ను సృష్టించారని వెల్లడించారు. ఈ లుక్ సినిమా కథతో ఎలా ముడిపడి ఉందో ఇప్పుడే చెప్పలేమని కూడా తెలిపారు. 'ఇది ఒక అల్లికగా ప్రారంభమై విప్లవంగా ముగిసింది' అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. 1980లో సికింద్రాబాద్ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణగారిన వర్గాల పోరాటాన్ని, వారిని ఏకతాటిపైకి తెచ్చే ఓ నాయకుడి కథను ఈ సినిమా చూపించనుంది. నాని కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో (సుమారు రూ. 100 కోట్లు) ఈ సినిమా తెరకెక్కుతోందని, ప్రొడక్షన్ డిజైన్, యాక్షన్ సీక్వెన్స్‌లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని వార్తలు వస్తున్నాయి. హిందీ నటుడు రాఘవ్ జుయెల్ కిల్ చిత్రంతో పేరు తెచ్చుకున్న తర్వాత ఈ సినిమాలో విలన్‌గా నటిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది మార్చి 26న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ వంటి ఎనిమిది భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాని స్పానిష్ భాషలో డబ్బింగ్ చెప్పిన తొలి భారతీయ నటుడిగా కూడా రికార్డు సృష్టించనున్నారు.

- ఎం.ఎం.కుమార్

26.3.26



# మళ్లీ లైన్‌లోకి అనుపమ

టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డిటెక్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్ట్స్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.